# విద్యార్థుల వికాసానికి 'వివేక వాహిని'

కైకలూరు, నరసాపూర్, మాచర్ల, ఇంకొల్లు, తణుకు, మచిలీపట్నం, విజయవాడ, తిరువూరు, ఒంగోలు, చీరాల, కర్లపాలెం, యండగండి, పెదవడ్లపూడి, మారుటేరు, పాలకొల్లు శ్రీరామకృష్ణ సేవా సమితుల ఆధ్వర్యంలో విజయవాడ రామకృష్ణ మిషన్ 'వివేక వాహిని – విలువలతో కూడిన విద్య' కార్యక్రమములను నిర్వహించింది. 2018 జులై నుండి 2019 మార్చి వరకు గుంటూరు, కృష్ణా, ప్రకాశం, పశ్చిమగోదావరి జిల్లాల్లోని 113 విద్యాసంస్థల్లో నిర్వహించిన వ్యక్తిత్వ వికాస సదస్సుల్లో స్వామి సేవ్యానందజీ, స్వామి సన్నివాసానందజీ పాల్గొని విద్యార్థులకు స్ఫూర్తిదాయక సందేశాలను ఇచ్చారు.

ఈ సదస్సుల్లో సుమారు 33,705 మంది విద్యార్థులు పాల్గొని రూ.1,21,146 లు విలువ చేసే శ్రీరామకృష్ణ – వివేకానంద సాహిత్య గ్రంథాలను కొనుగోలు చేయగా రూ.3,94,637 లు విలువ చేసే స్వామి వివేకానంద సాహిత్యం, లామినేషన్ చిత్రాలు విద్యార్థులకు మరియు విద్యాసంస్థలకు ఉచితంగా ఇవ్వబడినవి. ఈ కార్యక్రమంలో భాగంగా స్వామి వివేకానంద భావాలు, ఆదర్శాలతో ఆధారమైన '**చలన చిత్రములు**' ప్రదర్శించబడినవి.

ఈ 'వివేక వాహిని – విలువలతో కూడిన విద్య' కార్యక్రమం ప్రభావవంతంగా జరుగుటకు పైన పేర్కొనబడిన పాఠశాలల్లోని 70 పాఠశాలలను 4 జిల్లాలనుండి ఎంపిక చేసి, ఈ కార్యక్రమం నిరంతరం, సమగ్రంగా, సంవత్సరం పొడవునా జరుగుటకు వీలుగా ఒక ప్రణాళిక రూపొందించబడినది. రామకృష్ణ సేవాసమితి కార్యకర్తలు తమపరిధిలో గల విద్యా సంస్థలను తరచుగా సందర్శించి, ఈ కార్యక్రమ నిర్వహణ గురించిన వివరములు రామకృష్ణ మిషన్ కు ప్రతినెలా ఒక నివేదిక రూపంలో పంపించెదరు. విద్యార్థులను ప్రోత్సహించుటకు గాను నిర్వహించిన వ్రాతపూర్వక క్విజ్ పోటీలలో 12,788 మంది విద్యార్థులు పాల్గొనగా, వివిధ పాఠశాలలకు చెందిన విజేతలైన 280 మంది విద్యార్థులకు 'శ్రీరామకృష్ణప్రభ' మాసపత్రిక ఒక సంవత్సరం పాటు ఉచితంగా అందే ఏర్పాటు చేయబడినది.

- నివేదిక : స్వామి సేవ్యానంద

ఫొటోస్ కొరకు కింది లింక్ ను క్లిక్ చేయండి.

https://drive.google.com/drive/u/1/folders/1CVvVX41ZzCY2Re6rrDr2chfYZB_ki8I9